శ్రీ

శ్రీకృష్ణపరమగురుభ్యోనమః

శ్రీ వెలుగోటి
సర్వజ్ఞకుమారయాచేంద్రభూపాల

విరచితంబైన

సందిగ్ధతత్త్వారాద్ధాంతము.

అనుతత్త్వగ్రంథము.

చెదలవాడ, సుందరరామశాస్త్రిలవారి

శారదాంబావిలాస ముద్రాక్షరశాలయందు

ముద్రింపంబడియె.

౧౮౯౦ సం॥

తండయార్పేట

మద్రాస్.

శ్రీ

సందిగ్ధ తత్వ రాద్ధాంతము

విషయ సూచిక

పుటసంఖ్య	విషయములు
౧	పీఠిక.
౨	గ్రంధారంభము.
౪	దేవుడున్నాడా, లేడా, యనుసందిగ్ధమునకు.
౭	అట్టిబ్రహ్మము సగుణమా-నిర్గుణమా-అనుసందిగ్ధమునకు.
,,	బ్రహ్మము జగత్తునకు వివర్తోపాదానకారణమా- నిమిత్తకారణమా- పరిణామ్యుపాదానకారణమా- అభిన్ననిమిత్తోపాదాన కారణమా-అనుసందిగ్ధమునకు.
౧౪	లోకాంతరములను బొందదగిన జీవుడను వస్తువు కలదా లేదా- అనుసందిగ్ధమునకు.
౧౬	జీవునికి జన్మాంతరముగలదా-లేదా-అనుసందిగ్ధమునకు.
౧౫	జీవుడుస్వతంత్రుడా-పరతంత్రుడా-అనుసందిగ్ధమునకు
౧౯	సత్కర్మములేవి-అసత్కర్మములేవి-అనుసందిగ్ధమునకు.
౨౦	సత్కర్మ దుష్కర్మ ఫలరూప పుణ్యపాపానుభవములు చేయుటకు స్వర్గనరకములున్నవా అట్టిస్వర్గనరకము లనుభవించుపితరులకు తిధులుపెట్టితేవారువచ్చి భుజించుటయెట్లు అనుసందిగ్ధమునకు.
౨౧	మోక్షమనునది, కలదా- లేదా అదియెట్టిది- అనుసందిగ్ధమునకు.
౨౨	మోక్షోపాయము- భక్తియా- తత్త్వజ్ఞానమా- బ్రహ్మాద్వితీయజ్ఞానమా- లక్ష్యమా- యోగాదులా- ప్రపత్తియా- అనుసందిగ్ధమునకు.
౨౬	మోక్షమునకు యత్నించువాడు వర్ణాశ్రమాదులను వదలవలెనా పనిలేదా- అను సందిగ్ధమునకు.
౨౯	శౌచాచారాదులు- పరమును గురించి యుపాసనాత్మకములా- కావా అనుసందిగ్ధమునకు.

పుటసంఖ్య.	విషయములు.
౨౯	బ్రహ్మక్షత్రియాది జాతులు శరీరనిష్ఠములా. లేక బ్రహ్మ[illegible]త్పత్తి నిష్ఠములా- వృత్తినిష్ఠములా- జ్ఞాననిష్ఠములా- సంకేతనిష్ఠములా- అనుసందిగ్ధమునకు.
౩౦	రూపములోకముగలిగి దేవుడు పరిచ్ఛిన్నుడుగా నుండువాడా- లేక- అవ్యక్తుడై సర్వశక్తులు గలిగి పరిపూర్ణుడుగా నుండువాడా- అనుసందిగ్ధమునకు.
౩౨	బ్రహ్మమునకు నవతారములుగలవా- లేవా- అట్టియవతారరూప నామస్మరణాదులవలన మేలు గలదా- లేదా- అనుసందిగ్ధములకు.
౩౩	విగ్రహారాధన చేయవచ్చునా- కూడదా- అనుసందిగ్ధమునకు.
౩౪	జగత్తుసత్యమా మిథ్యయా- అనుసందిగ్ధమునకు.
౩౫	సత్యము- ధర్మము- అనునవి- ఒకటేనా- వేరా- వే అనునెడల నేదిముఖ్యము- అను సందిగ్ధమునకు.
,,	హింసఅనునదియేది- అహింస- అనునదియేది- అను సందిగ్ధమునకు.
౩౭	దేవతలుండికదుద్దేశ్య [illegible]దులయందునుదద్దేశ్య మంత్రాదులయందును ఫలములనిత్తురా- లేకభగవంతుడే యుద్దిష్ట దేవతారూపముతో ఫలముల నిచ్చుచున్నాడా- అనుసందిగ్ధమునకు.
౩౯	మోక్షాదులు భరతఖండమునందే- ఆర్యావర్తములో నుండు వారికేనా- శక్తిగలవారికేమి- ఆర్యావర్తములోనుండు స్త్రీశూద్రాదుల కేమిలేదని చెప్పుచున్నా [illegible] వారివారిమతప్రకారము ఉపాసించిన వారికే మోక్షము గలుగునన్నవనియు చెప్పుచున్నా [illegible] సందిగ్ధమునకు- గ్రంథాంతము.
౪౦	సమాప్తి [illegible]

శ్రీః

శ్రీకృష్ణపరమగురుభ్యోనమః.

సందిగ్ధతత్త్వరాద్ధాంతము

అనుగ్రంథము.

పీఠిక

నేను రచించిన గీతార్థసారసంగ్రహము సాత్వాంశ పంచకము- మనస్స్వాస్థ్యము- నాస్తికధ్వాంతభాస్కరము - సర్వమత సారసంగ్రహము - రత్నషట్కాంగుళీయకము - నిర్గుణవాద నిరాకరణము- అనుచెట్టియూంతత్త్వ గ్రంథములను జూచి కొందఱు బుద్ధిమంతులు మీరనేకగ్రంథములు శోధించి అనేక దేశములలో పెద్దలవలన ననేక గ్రంథముల యొక్క రహస్యములేమి. అనుభవ వేద్యములైన రహస్యములేమి తెలుసుకొని నిష్పక్షపాత బుద్ధితో నిన్ని గ్రంథములు లోకోపకారము కొఱకు రచించినారు- ఐతె వాట్లలో ననేక సందిగ్ధ తత్త్వములకు యుక్తి సహములుగా, సిద్ధాంతములను జేసి వ్రాసి యున్నారు— అవి, అచ్చటచ్చట నాయా గ్రంథములలో నుండుటను బట్టి ముఖ్యములైన సందిగ్ధ తత్త్వములు మేముకోరు కొనువాట్లకు రాద్ధాంతముచేసి, సంగ్రహముగా నొకగ్రంథము వ్రాయవలెను,, అని నన్ను అడు

కోరియున్నందున, వారలు కోరిన సందిగ్ధ తత్త్వములకు రాద్ధాంతమును దెలుపునట్టి యీగ్రంథమును, శ్రీవెలుగోటి బంగారుయాచేంద్ర భూపాలకుమారుండును సర్వజ్ఞ కుమార యాచేంద్రాభిధానుండ నగు నేను వ్రాయం బూనుకొన్నాడను.

—(*) గ్రంథారంభము. (*)—

ఎట్లనగా బహుకాలమునుండి, యిప్పటివఱకు ననేక మతము లేర్పడుచు, ఖిలపడుచు- నూతనములుగా నేర్పడుచున్నవి- ఇందుకు రెండు కారణములు.

౧, దేవుడు పరిపూర్ణుడుగా నుండుటవలన, పరిచ్ఛిన్నుడు, గాడు- కాబట్టి ఆయనకు శరీరములేదు. ముఖములేదు వాక్కులేదు - ఇందువలన, శబ్దరూపములైన వారివారి వేదములు, దేవుడు చెప్పినవి గావు.

ఐతే సర్వమతస్థులు తమతమ వేదములను, దేవుడు చెప్పినాడని, పంపించినాడని, ఆవేశించి ఋషుల వలన, చెప్పించి నాడని, చెప్పునట్టివి వాస్తవములైతే, నాయా వేదముల యందు-పరస్పర విరోధములుండడము, లేక యొక వేదములోనే పూర్వోత్తరములలో విరోధము లుండడము, కలుగునా.

ఏలనంటే, వేదకర్త, జగత్కర్త యైనదేవుడే ఐతే యిట్లువిరోధము లుండ జాలవు అట్లుండుట దేవుని కిష్టమే యనియంటె - నాస్తిక మతవేదములును, దేవుడు.ఆవేద వక్తయం దావేశించి చెప్పించినవే యని యొప్పి ప్రమాణములుగా నంగీకరింప వలసి, వచ్చును గనుక యేవేదములును దైవప్రోక్తములు గావు ఐనను,వారువారును భక్తి

త్రో దైవ ప్రోక్తములని చెప్పఁగొనవచ్చును.

౨, మఱియు వారువారు లోక హింసాది అసద్ధర్మములావరించి నను సద్ధర్మము లాచరించినను, ఏక దేశ్ములు వారిలకు ననుభవమునకు రాక పోవడమువలన నిర్భయయుక్తై వారి వారి యిష్టప్రకారముగాను, కొందరు మతద్వేషములచేతను. తమ తమ వేదములను కల్పించినారు. ఆయా వేదంబులు సృష్టి కాలమందులకు ప్రకారముగ, దేవునివలన నేర్పడిన వని, చెప్పుచున్నారు ఆయా వేదము లిచ్చటనుండు మనుష్యులచేత చేయబడిన వనునందుకు ననేక హేతువులు, నేను వ్రాసిన మనస్సాత్త్వములో,, సంస్కృత భాషలోనుండు వేదము లేమి, ఇతరభాషలలోనుండు వేదము లేమి, దేవుడు చెప్పినవిగాని - పంపినవిగా నిగావనుట,, అనువిషయ వివరణములో వ్రాసి యున్నాను జూడుడు.

ఇందువలన శబ్ద ప్రమాణమును నమ్మజాలక, దేవుడున్నాడని కొందఱు- దేవుడు లేడని కొందఱు- నీప్రకారము బహు కాలముగా ఆస్తిక నాస్తిక మతములు కలిగి యున్నవి ఇందులకు వారలు చెప్పెడు యుక్తులు ముఖ్యమైనవి, యెవ్వి యనిన.

ఆస్తికులు.

కారణము లేనిది కార్యము పుట్టదు, గనుక చేతనాచేతన ముఖ్యతనై- వివిధ [illegible] మై- భూతకోట్లకు- గార్య కారణోపయుక్తములుగాను వివిధ విలక్షణముగాను నుండునట్టి యీ ప్రపంచము [illegible] లిగి, సర్వజ్ఞుడై, సర్వోపయోగములను- గమనించి చేయు భగవంతుడు లేనిదే తనంతట కాజాలదనియు మఱియు [illegible] త్నము పూర్ణముగా జరిగి [illegible] పూర్ణము

గా నుండియు నుద్దిష్ట కార్యము కాకపోవుటయు - నొకప్పుడప్రయత్నముగా- కార్యములగుటయు నందఱకు ననుభవసిద్ధముగా నుండుటను బట్టి యదృష్టానుసార ఫలప్రదాత వేరె యున్నాడనియు వాట్లవాట్ల నియమము లతిక్రమించి ప్రపంచ కార్యములు జరుగ కుండుటయు జూచి-దీనికి నియామకు డొకడుండవలెననియు నీలాటియనుమాన ప్రమాణములచేత- ఆస్తికులు, ప్రపంచమునకు,కారణమైన దేవుడున్నాడని చెప్పుచున్నారు.

నాస్తికులు.

ప్రపంచములోనే సర్వశక్తులు జ్ఞానాది గుణములు నుండుట స్వాభావికము గాన ప్రపంచ రచనకు పరస్పర మేళనము, లప్పు, కారణమైన దేవు డుండవలసినది, యావశ్యకము లేదని నాస్తికులు చెప్పుచున్నారు ఈయుభయ వాదులు పరస్పరము ననేక యుక్తులు చెప్పుచున్నారు. దీని నిర్ణయము దేవుడు చెప్పకనూ పోయెను మనుజునికి తాను పుట్టకముందు సంగతి గాని చచ్చినవెనుక సంగతి గాని పరోక్షమందు జరుగు సంగతిగాని- తెలియక పోయెను - పైహేతువుల వలన వేదాదులు, ప్రమాణములని, యెంచుటకు వీలు లేక యుండెను.

ఇంగువలన, పరమున్నదని గాని - అచ్చట, పుణ్య పాపానుభవము గలుగు చున్నదని గాని, జన్మాంతరము లున్నవని గాని - అప్పటి కర్మఫలము నిప్పటి జన్మములో, ననుభవించు చున్నానని గాని , దేవుడిట్టి వాడనిగాని, తన జీవస్వరూప మిటువంటి దని గాని యీలాటివి యెవ్వరికి దెలియదు, ఇందువలన.

(*) { దేవుడున్నాడా- లేడా- యను సందిగ్ధమునకు రాద్ధాంతము. } (*)

లోకములో, ప్రత్యక్షము , అనుమానము-శబ్దము-ఉపమానము

అను నాల్గుప్రమాణములు గలవు - ప్రత్యక్షము - మొదటిది - అనుమానము - రెండవది - అనుమానము - అనగా - ప్రత్యక్ష కార్యమునుబట్టి, కారణము, నూహించునది- కిడమ రెండు అనగా శబ్దము- ఉపమానము- మొదటి రెంటిచేత నిర్ణయించు పదార్థములను వివరించునవేను- అట్లు గాక, శబ్దమే ముఖ్యప్రమాణమగు నెడల, నాస్తిక శాస్త్రములున్నూ ప్రమాణములు గావలసి వచ్చును మఱియు, నాస్తికులైన స్వభావ వాదులు ప్రత్యక్షమును ప్రమాణముగా నంగీకరించువారు కూడ స్థూలముగా గొన్ని సంగతులు మనుష్యబుద్ధికి గోచరింపదగినవి తెలుసుకొన్నారు గాని ప్రతివస్తువు లోను సూక్ష్మములైన యంశములు కనిపెట్టినారా ఎట్లనగా- ఒకగడ్డి జాతి యెట్లు పుట్టినది- ఆగడ్డి జాతిలో, పరస్పరము రూపవర్ణగంధగుణాదులు ఎట్లుభిన్నభిన్నములుగా గలిగెనో- యివి తెలియజాలరు- తెలియని వాట్లను స్వభావమని చెప్పుచున్నారు ఇది తెలియని మాట - కారణములేని కార్యము పుట్టునా, మంచిది రూపవర్ణ గుణాదులు ఆలాగు వివిధ విలక్షణములుగాగలుగుటకు హేతువులేక తమంతట నెట్లు గలుగును- ఇవి జ్ఞానము గలవాడు గల్పించవలెను- కాబట్టి, అట్టి స్వభావములను- భూతముల యుపయోగములకై వాట్లవాట్ల యందు స్వభావ గుణములను గల్పించ వలెను.

అట్లుగాక తమంతట గలుగుచున్నవని యంటె,, అట్లు తమంతట గలుగునవైతె పరస్పరము పంచభూత పరమాణువుల మార్పుల వలన, దైవ నిర్ణయమునకు విలక్షణముగా జడచేతన మిశ్రితములైన పాషాణ మనుష్యాది స్థావర జంగమములు- తమంతట మార్పునై సగము మనుష్యుడు సగము మృగముగాను సగముగడ్డి సగము వృక్షముగాను జాతి నియమమును దప్పి అప్పుడప్పుడు గలుగు చుండవలెను-

ట్లు గలుగు చున్నవా కాబట్టి వివిధ విలక్షణమై యపరిమితమైన ప్రపం చమును నిర్మించుటకును- తన నియమము నతిక్రమించకుండ బాలించు టకును. అదృష్టాధీనముగా ఫలముల నిచ్చుటకును, కారణమై, సర్వ శక్తి గల భగవంతు డవశ్యముగ నుండక విధిలేదు- ఇట్లు మనస్సాక్షి కి వచ్చుచునే యున్నది. ఐతే స్వభావ వాదమైన నాస్తికునికి నిట్లనే దేవుడుండ నక్కరలేదని వానిమనస్సాక్షికి వచ్చెగదా గ్రంథములువ్రా సి యుండుటయును - ఆమతములను గొందఱవలంబించి యుండుట యును యుండలేదా యని సందేహము గలుగును- ఇందుకు యుక్తిచే త బలాబల విచార పూర్వకముగా ఆస్తికులు, నాస్తికుల మీద జెప్పి న యుక్తియేమనగా॥ శ్లో ॥ నాస్తిచేన్నాస్తినోహాని రస్తిచేన్నాస్తి కోహతః॥ అని చెప్పియున్నారు- ఇందుకు అర్థము- దేవుడు - లేన ట్టాయెనా దేవుడున్నాడనువానికి, హానిలేదు - దేవు డున్న యెడల- లేడనువాడు [illegible] బడుచున్నాడు.

ఇందుకువివరము.

దేవుడు లేక పోయినను లేడని చెప్పువారికి, నున్నాడని చెప్పు వారికి, నన్ని, విషయములలోను, ప్రత్యక్షములో, దుల్యమేను, ఐన ను దేవుడున్నాడని, భయపడి - అక్రమ కార్యములు చేయనందున, లోకులకు, శ్రమలేక పోవడము, మంచివాడనిపించుకోవడము - దే వుడున్న యెడల, బరమందు, దేవునివలన, మంచి గలుగ జేసుకోవడ ము, ఈలాభ మే ర్పడుచున్నది- దేవుడులేడని రాజదండనకు, భయ పడి, అక్రమ కార్యములను, బహిరంగముగా జేయక పోయినను ద న సుఖార్థము రహస్యముగా జేసి, ఇది, యెక్కడ బైటపడునో యున్నభీతియు- బయలుపడిన యెడల, రాజదండనయు, లేకనిందయు

నిచ్చుట ననుభవించుటయే గాక- దేవుడున్న యెడల బరమందును శిక్షి తుండగుచున్నాడు, కాబట్టి దేవుడు లేడను దానికంటే- కలడని- భయపడి, సద్ధర్మములనాచరించుటయుక్తము - గనుక యేవిధముచేతనైనను- జగత్కారణమైన భగవంతు డున్నాడని యే చెప్పవలయును- భగవంతుడున్నాడనుటకు నాస్తిక ధ్వాంతభాస్కరము,, అనుగ్రంథములోననేకయుక్తులు వ్రాసియున్నాను-జూడుడు. ఇదియిందలిరాద్ధాంతముఐతే.

(*) { అట్టి బ్రహ్మము సగుణమా-నిర్గుణమా- అను సందిగ్ధమునకు రాద్ధాంతము. } (*)

ఎట్లనగా బ్రహ్మము నిర్గుణమే ఐతె జడప్రాయమైన- ఆకాశము వంటి శుద్ధబయలే యగును- ఇట్టి బ్రహ్మము, సగుణముగా నుండు జగత్తుకు కారణముగాకపోవుటయె గాక అట్టి శూన్యప్రాయమైనవస్తువుతో ప్రయోజనమేమి కాబట్టి బ్రహ్మము సర్వశక్తి గలిగి జగత్తుకు గారణమైన వాడుగనుక సగుణ మనియె చెప్ప వలయును- దీని వివరము నిర్గుణ వాద నిరాకరణమునందు జూడుడుఇదియిందలిరాద్ధాంతము.

(*) { బ్రహ్మము జగత్తునకు వివర్తోపాదాన కారణమా-నిమిత్తకారణమా- పరిణామ్యుపాదాన కారణమా - అభిన్న నిమిత్తోపాదాన కారణమా- అనుసందిగ్ధములకు రాద్ధాంతము. } (*)

కార్య రూపమైన జగత్తును బట్టి బ్రహ్మముజగత్తుకు కారణమని చెప్పుటలో.

(సందిగ్ధతత్త్వరాద్ధాంతము.)

౧ జీవేశ్వరాభేదమును జెప్పునట్టియద్వైతులు, బ్రహ్మము జగత్తునకు వివర్తోపాదానకారణమని చెప్పుచున్నారు.

౨ చిదచిదీశ్వరులకు భేదమును జెప్పుద్వైతులు బ్రహ్మముజగత్తునకు నిమిత్తకారణమని చెప్పుచున్నారు.

౩ బ్రహ్మమేకాలభేదముచేత జగద్రూపముగా బరిణమించుచున్నదని చెప్పుకేవల పరిణామ కారణవాదులు బ్రహ్మముజగత్తునకు పరిణామ్యుపాదాన కారణమనిచెప్పుచున్నారు.

౪ బ్రహ్మము- విశేష్యమనియు- చిదచిత్తులువిశేషణములనియు విశేష్యమైనబ్రహ్మము సంకల్పించి తనకు విశేషణములైన చిదచిత్తులను మిశ్రము చేసి- జగద్రూపముగా జేయుచున్నాడనియు, చిదచిద్విశిష్టము బ్రహ్మ- మనియు జెప్పువిశిష్టమతమువారు- బ్రహ్మముజగత్తునకు- అభిన్ననిమిత్తోపాదాన కారణమనిచెప్పుచున్నారు.

ఈతత్త్వసందిగ్ధములకు రాద్ధాంతము.

౧ అద్వైతులుచెప్పు వివర్తోపాదాన కారణ మనగా రజ్జువునందు సర్పభ్రమగలిగినట్లు బ్రహ్మమునందు జగద్భ్రమ గలుగుచున్నదని చెప్పుచున్నారు- ఇట్లుగలుగుటకు భ్రమాధారరజ్జువు పూర్వము చూడబడ్డసర్పము భ్రమించువాడు - భ్రమజనకదోషము నీనాలుగు నుండక భ్రమగలుగదు- వారిసిద్ధాంతములో బ్రహ్మము సజాతీయవిజాతీయ స్వగతభేదములు లేనివాడుగనుక ఆయనకంటె నతిరిక్త పదార్థమేలేదు కాబట్టి భ్రమసిద్ధించుటకు పైజెప్పిననాలుగు పదార్థములెక్కడివి- బ్రహ్మమునకేతనయందు తనకేభ్రమ గలిగినదంటే-బ్రహ్మముజ్ఞానస్వరూపుడే- భ్రమయెట్లుగలుగును బ్రహ్మమందు జీవునికిగలిగినదంటే బ్రహ్మమునకుజీవత్వము వారిసిద్ధాంత ప్రకారము అవిద్య

వల్లనే గలుగవలెనే అవిద్య - అనగా-అజ్ఞానము- అజ్ఞాన మనగా భ్రాం మ బ్రహ్మమునకుఅట్టిభ్రమగలుగక పోవట మెట్లు సిద్ధించె- కాబట్టి జగత్తుకు బ్రహ్మము వివర్తోపాదాన కారణ మని చెప్పుమాట సరిగాదు. ఈవిషయము నిర్గుణ వాద నిరాకరణములో విపులముగా, వ్రాసి యున్నాముచూడుడు.

౨, ద్వైతులు చెప్పు నిమిత్త కారణ మనగా కుమ్మరివాడు మన్ను నీళ్లుగలిపి కుండలు జేసినట్లు వేరుగా నుండు చిదచిత్తులను గలిపి జగత్తును జేయు చున్నాడని చెప్పుచున్నారు. ఈపక్షములో బ్రహ్మమునకంటే చిదచిత్తులు వేరుగా నుండవలెను- అట్లుండు నెడల సకల జీవులు ననేక పంచ భూతపరమాణువులు నుండవలెను క్రింది తరగతిలోనే ఇన్ని యుండునపుడు దేవుని పైతరగతిలోను కొన్ని యుండవచ్చును- ఆపక్షములో బ్రహ్మమునకు మరియొక కారణము- ఆకారణమునకు మరియొక కారణము- ఇట్లు కారణ పరంపర లేర్పడును. ఎట్లనగా కుమ్మరవానికి తండ్రి ఆతండ్రికి తండ్రివలె ఇట్లు కారణ పరంపరయుండి కారణానవస్థ గలుగును-కాబట్టి జగత్తునకు బ్రహ్మము నిమిత్త కారణమని చెప్పుటయును సరిగాదు.

3, బ్రహ్మము కేవల పరిణామ కారణమనిచెప్పు వారు పరిణామ్యుపాదాన కారణ మెట్లు చెప్పెద రనగా- బ్రహ్మమే పరుని ప్రేరణ చేత గాకుండ గాలభేదముచేత జగద్రూపకముగా బరిణమించు చున్నదని చెప్పుచున్నారు- ఇట్లెట్లు గలుగును- బ్రహ్మము తనవంటి దేదియు నొకని ప్రేరణ లేకనే యెట్లు కాల భేదముచేత జగద్రూపముగా పరిణమించును అట్లుపరిణమించునెడల జగత్తుకు కాలమే కారణమని చెప్పవలసివచ్చును.

కాబట్టి జగత్తుకు బ్రహ్మము కేవల పరిణామ్యుపాదాన కారణ

మని చెప్పుట సరిగాదు.

౪, విశిష్ట మతము వారుచెప్పునట్టి యభిన్న నిమిత్తోపాదాన కారణ మెట్లనగా- సవిశేష బ్రహ్మము ఒక్కడే యనియు - నయితే బ్రహ్మమువిశేష్యమనియుచిదచిత్తులుబ్రహ్మమునకు విశేషణము లనియు విశేష్యమైన బ్రహ్మము సంకల్పించితనకు విశేషణములై తన పరాపర ప్రకృతులైన చిదచిత్తులను మిశ్రము చేసి జగద్రూపముగా జేయుచు న్నాడని చెప్పు చున్నారు.

ఇందువలన ననేకములు వేఱుగా లేనందున బ్రహ్మమునకువిశి ష్టరూపైక్య, ఏకత్వమును, తనకు విశేషణములైన పరాపరశక్తులనుజ గద్రూపముగా జేయుటవలన బ్రహ్మమునకు జగత్కారణత్వమును , తానొక్కడే యుండి సంకల్పించి తన శక్తులను ప్రపంచముగా బరిణ మింపజేయుటవలన బ్రహ్మమునకు ప్రపంచనిర్మాణమునకై కారణ సా మగ్రీ నిరపేక్షత్వమును సిద్ధించుచున్నది.

కాబట్టి పైప్రకారము చెప్పుటకన్నా బ్రహ్మము జగత్తునకు అ భిన్న నిమిత్తోపాదాన కారణమని చెప్పుటయె యుక్తముగా నున్నది. ఇందువలన బ్రహ్మమునకు జగత్తునకు విశేష్య విశేషణ న్యాయముగా దత్త్వము-అద్వైతమనియె చెప్ప వలయును.యిది యిందలి రాద్ధాం తము.

—❁ { లోకాంతరములను బొంద దగిన జీవుడను వస్తువు కలదా లేదా-అను సందిగ్ధమునకు రాద్ధాంతము. } ❁—

మరణానంతరము చేతన కార్యములు గనుపించవు గనుక ఎవ్వ డు శరీరము విడిచి పోయినాడని కొందఱును- నిప్పు- నీళ్లును- పరికర ములు గలిసి పొగబండికి చలనము గలిగినట్లు చేతనాచేతన మిశ్రిత మువలన చలన వృద్ధి జ్ఞానాది గుణములు గలిగియుండి - వాట్ల మేళన

ము శిథిలమైనప్పుడు- ఆచలనాది గుణములు గనుపించవు గాని జీవుం డి యిప్పుడు పోవడము గాదని కొందఱును జెప్పుచున్నారు

ఈసందిగ్ధమునకు రాద్ధాంతము.

కేవలము అచేతనముల మిశ్రితము వలన ననేక గుణములు గలుగ వచ్చును గాని జ్ఞానగుణము గలుగుటకు హేతువుచాలదు. కాబట్టి జీవుని నొప్పవలెనని చెప్పుచున్నారు- ఇట్లు జీవునినొప్పువారు చెప్పు జీవ స్వరూపము. ఎట్లనగా.—

అంతఃకరణమే జీవుడనియు నంతఃకరణావచ్ఛిన్న చైతన్యమె జీవుడనియు- నంతఃకరణమందు ప్రతిబింబించిన కూటస్థ ప్రతిబింబమె జీవుడనియు- నంతఃకరణమును- ప్రతిబింబమును కూటస్థుడును జేరిన సమష్టియె జీవుడనియు- నిట్లనేక విధములుగా జీవ స్వరూపమును జెప్పుచున్నారు.

అంతఃకరణము- జీవుడని చెప్పితే- అంతఃకరణము- మనోరూపము- నామనస్సెక్కడనో పోయెనుగనుక- నేను వినలేదు తిరిగి ఆ సంగతి చెప్పు- అని అడుగుచున్నాడే- నేననువాడు మనస్సుకంటె వేరైనవాడేగదా- మఱియు మూర్ఛాదులలో నాకేమి తెలియ లేదనుచున్నాడే మనస్సు జీవుడైతే అప్పుడు వాడు చచ్చి తిరుగాపుట్టెనా కాబట్టిఅంతఃకరణము జీవుడు గాడు.

అంతఃకరణావచ్ఛిన్న చైతన్యము జీవుడని యంటె మూర్ఛా నిద్రాది సమయములలో నేమియు తెలియదే - అప్పు డంతఃకరణము నుండి జీవు డావల పోయినాడా- కాబట్టి యంతఃకరణావచ్ఛిన్న చైతన్యము జీవుడు గాడు.

(సందిగ్ధతత్త్వరాద్ధాంతము.)

అంతఃకరణ ప్రతిబింబము జీవుడని యంటె పైఆక్షేపముదీనికి గూడ వచ్చుట అట్లుండగా అంతఃకరణ మందు కూటస్థుడు ప్రతిబింబించుటకు- అంతఃకరణము- అద్దమా- ఇంతేగాక కూటస్థు డనంబడు బ్రహ్మమునకు రూపములేదే - ఆతడుప్రతిబింబించుట ఎట్లు-మంచిది ప్రతిబింబము అవస్తువాయెనే జ్ఞాన సంకల్పాదులు సుఖ దుఃఖ భోక్తృత్వాదులు దానికి గలుగుట ఎట్లుకాబట్టి యంతఃకరణ ప్రతిబింబము జీవుడు కాడు.

అంతఃకరణమును ప్రతిబింబమును,, కూటస్థుడును మూడు చేరి జీవుడని చెప్పువారు కర్తయు సుఖ దుఃఖ భోక్తయు ప్రతిబింబుడనియు అంతఃకరణ నాశము వలన మోక్షము కూటస్థుని కనియుం జెప్పుచున్నారు. ఇప్పుడు కూటస్థునికి మోక్షముగలుగుటకు నితనికి పూర్వము బంధము వచ్చినదా- మంచిది బంధము ప్రతిబింబునికి గలిగి,వాడు- దుఃఖాద్యనుభవము చేయడము- వానికి గలుగు జ్ఞానాదులచేతకూటస్థునికి మోక్షము గలుగుచున్నదని చెప్పడము చూడగా - చేసేవాడొకడు దాని ఫలము ననుభవించు వాడొకడను లోకసామెతగా నేర్పడును- కాబట్టి- అంతఃకరణము- ప్రతిబింబము కూటస్థుడును - ఈ మూడు చేరి, జీవుడనుటయు సరిగాదు.

ఇందువలన జీవస్వరూపము ఎవ్వరికిని, జకరగా దెలియదు.

ఐనను జీవుడనునది కొన్నింటి మేళనమువలన, జ్ఞానశరీర వృద్ధ్యాది గుణములు గలది- అని చెప్పటకంటే - జీవుడను పదార్థము వేరేయున్నది లోకాంతరములో పుణ్యాపాప ఫలములను- దేవునివలన ననుభవించు చున్నదని చెప్పట మేలు- ఎందువలన నంటె ఇచ్చట శరీర తత్త్వములు శిధిలమైతె ఆవృద్ధి జ్ఞానాదిగుణములు క్షీణించుచున్న వను

నెడల లోకములో నెవరును వారివారి సుఖమును గోరువారేను- కా బట్టిసుఖమునకు ధనము స్త్రీలు మొదలగునవి యావశ్యకములు- విశే షముగా- సుఖముగోరువారు- ఎదుటవారికి - దుఃఖము గలుగ జేయుని ది- తమకు పైసుఖము లధికములుగా- గలుగజాలవు- అందువలన పర ధన పరస్త్రీ హరణాదులయందు ఉద్యములగుదురు- కొందరికి వి రుద్ధమైన ధనమును- స్త్రీలను- ఆసించితే పర లోకములో దేవుడు శి క్షించునని భయపడి సత్యముగా- మంచిగా నడుచుటకు హేతువగు చున్నది- మఱియు జీవు డున్నయెడల దేవునివలన- వెనుక- మంచిన నుభవించు చున్నాడు- కాబట్టి జీవుడు లేడనుదానికంటె దేవుడున్నా డు- పుణ్యాపాప ఫలములను దేవునివలన జగములో ననుభవించు చు న్నాడని చెప్పుట న్యాయ్యముగా నున్నయది.

ఇదియే యిందలి రాద్ధాంతము-

—(*) { జీవునికి జన్మాంతరము గలదా- లేదా అను సందర్భమునకు రాద్ధాంతము. } (*)—

జీవునికి జన్మాంతరము కలదని కొందరును, లేదని కొందరును, చెప్పు చున్నారు.

ఉన్నదనువారు.

ప్రతి మనుజునికి యెంత బుద్ధిమంతునికైన సుఖ దుఃఖాద్యనుభ వములు భిన్నభిన్నములుగా నాయా కాలములయందు ప్రసక్తములగుచు నుండుటయును రోగమరణములు ఎంతవైద్యము చేసినవారికైన, అకాలములయందు గలుగుచు నుండుటయు, నిట్టివిగాచి పూర్వ జన్మకృత కర్మార్జనము వలన, నీజన్మములో దేవుడు గలుగ జే

యునవియనియు- నట్లుగాక దేవుడు స్వతంత్రముగాగలుగ జేయుచున్నాడంటే దేవునికి పక్షపాతము గలుగును - కాబట్టి పూర్వకర్మాదృష్టము వలన దేవుడివి కలుగ జేయుచున్నాడనియు నిందువలన బూర్వజన్మమును ఒప్పవలెననియు జెప్పుచున్నారు.

జన్మాంతరము లేదను వారు.

పూర్వజన్మ కర్మార్జితమైన పుణ్యపాపములకు ఫలరూపకముగా నీ జన్మములో దేవుడు సుఖదుఃఖాదులను గలుగ జేయుచున్నాడను నెడల దేవునికి బూర్వజన్మ జ్ఞానము నిచ్చియున్న పక్షమందు- నప్పటి కర్మములకు నిప్పుడు ఫలములను దేవుడు తనకును నుభవింప జేయుచున్నాడని తలచుటకు హేతు వగునుగాని పూర్వజన్మజ్ఞానమునీయక పూర్వజన్మ దేహార్జిత కర్మములకు నీజన్మములో ఫలములనివ్వడము చేసినవాడొకడు ఫలము ననుభవించు వాడొకడుగా న్యాయవిరోధమగును గనుక నిదియును బక్షపాతముగాదా— కాబట్టి దేవుడు స్వతంత్రుడు, ఆయన సొత్తైన జీవులకు వివిధవిలక్షణత కనుపరచుటకు నీచోచ్చ ఫలములనిచ్చుటలో ఆయనకు పక్షపాత మేమి- స్వతంత్రముగా నేసుఖదుఃఖాదులను-గలుగ జేయు చున్నాడనియు-నిందువలన బూర్వజన్మమును ఒప్పబనిలేదనియు జెప్పుచున్నారు.

ఈసందిగ్ధమునకు రాద్ధాంతము.

ఏది యెట్లుండినను బూర్వజన్మములో జేసికొన్నది యీజన్మములో ననుభవించుచున్నానని చెప్పునెడల దేవునియందు దోషము వేయక, ఆదోషము తనయందు వేసుకొన్నట్టులేర్పడి దేవునికిదయ గలుగుటకును దాను ఈజన్మములో నకృత్యములను జేసితే ముందుజన్మములో దుఃఖము ననుభవింతునని భయపడి లోకహింసాది కార్య

ములు చేయకుండుటకు హేతువగుచున్నది గనుక జన్మాంతరమున్నద నిచెప్పుట యుక్తముగానున్నయది.

ఇదియేయిందలి రాద్ధాంతము.

(*) జీవుడు స్వతంత్రుడా- పరతంత్రుడా- అను సందిగ్ధమునకు రాద్ధాంతము. (*)

జీవుడు బహువిషయములలో స్వతంత్రుడుగా నుండునట్లు తెలియవచ్చుచున్నది. ఐతే కొన్నిసంగతులలో పురుషప్రియత్నము- సహాయసంపత్తు లనేకములుండియు ఫలముపుట్టకపోవడము - నొకప్పుడ ప్రయత్నముగాను ఏసహాయసంపత్తులులేకను ఫలముపుట్టడము నిది - యును దెలియవచ్చుచున్నది- పైకారణములవలన గొందరు జీవుడు స్వతంత్రుడనియు - మఱికొందరు పరతంత్రు డనియు వాదించు చున్నారు.

ఎట్లనవానివాని పూర్వజన్మ కర్మానుసారముగ దేవుడు ప్రతి కార్యము జరిపించుచున్నాడని కొందరు- అట్లు కేవల పరతంత్రుడైతే పూర్వాపూర్వ జన్మములలోనుజీవుడు పరతంత్రుడేనే- అస్వతంత్రుడు గాజేయు కార్యములకునీవల జన్మములలోను ఏప్రుడు ఫలభోక్తయె ట్లగుచున్నాడు- అట్లుగాక దెవుడుతానే జీవులచేత పూర్వజన్మముల లోకర్మలుచేయించి ఈవలజన్మములలో ఫలములనిచ్చుచున్నాడని గాని- లేక దెవుడేస్వతంత్రముగా ఫలముల నిచ్చుచున్నాడనిగానిచెప్ప నెడలదేవుని బక్షపాతముగాదాకాబట్టి ప్రుడు స్వతంత్రుడనియే చెప్ప వలయునని కొందరుచెప్పుచున్నారు అట్లుస్వతంత్రుడైతేఅందరును విద్యాధనములను ఆయు రారోగ్యములను గోరి పాటుపడేవారేనే- వారియుద్దేశ్యములు అన్నియునందఱకు ఫలించినవా - కాబట్టిఅదృష్ట

మునొప్పవలెనని కొందఱుచెప్పుచున్నారు. ఐతేవీరు- అదృష్టమునకు కారణమునరిగా జెప్పజాలకయున్నారు- ఎట్లన- ఇదిఫలానా హేతువని తెలియకనే- యేజేని ప్రయత్నము- విఫలమైనప్పుడు- కాలస్వభావమనికొందఱు- శకునము బాగా కాలేదని కొందఱు- దుస్స్వప్నఫలమని కొందఱు- గ్రహచారము చాలలేదనికొందఱు- పూర్వజన్మకర్మఋణమువలన నిట్లయినదనికొందఱు- నిట్లనేకవిధములుగా జెప్పుచున్నారు- ఇట్లు సరియైనకారణము కనుపించనందువలననే, అదృష్టమని పేరువచ్చినది.

పురుషప్రయత్నముచెప్పువారు కార్యవిఘ్నమునకు కొన్నిమనకుదెలియని కారణములుండును- అవిమనకు దెలియనందున అదృష్టమనియు- దానిననుసరించి దేవుడుపైప్రకారము ఫలముల నిచ్చుచున్నాడనియు ఆస్తికులుచెప్పుచున్నారు - అదిసరిగాదు కొన్నిమనకు దెలియని ప్రతిబంధక కారణములుండె కార్యము పుట్టలేదని నాస్తికులు చెప్పుచున్నారు.

వీరలకు నట్టిప్రతిబంధక కారణములు తెలియక పోయెనే- అట్టి కారణము లున్నవని చెప్పుటకు నేమిప్రమాణము - ప్రతిబంధక కారణములు తెలియవని చెప్పుచూ- అట్టి కారణము లున్నవనుట- దేవుడు ఫలప్రదాతే యని చెప్పుటకు నొప్పనిమాటలే గాని యుక్తిసహములు గావు ఈయుభయ సందిగ్ధములకు రాద్ధాంతము.

దేవుడు జీవునికి కొంత స్వాతంత్ర్య మిచ్చి యున్నాడు ఇందువలననే. కరణకళేబరముల నిచ్చి విషయములను గలుగజేసి యున్నాడు- గాన,కార్యములు చేయుటకును - సుఖదుఃఖాద్యనుభవము చేయుటకును హేతువులగుచున్నవి - ఐతేఫలప్రదాతృత్వము దేవుడు తనయందుంచుకొన్నాడు పురుషునికి సుఖ దుఃఖములు గలుగుటకు

మూడు హేతువులు రోగ మరణాదులకు ప్రత్యక్షములుగా నుండు కారణములు.

రోగములు వారి వారి వంశ పరంపరగా, రక్త సంబంధము వలన వచ్చునవి కొన్ని చతుర్విధ ఘాతముల, మార్పులవలన, గలిగి వ్యాపించునవి కొన్ని- యిందులోనే, సోకుడు వ్యాధులుగా నుండునవి కొన్ని-జీవులభోజన పాననిద్రా మైధునాదుల యొక్క- వ్యత్యాసమువలన వచ్చునవికొన్ని- వీట్లవలననే మరణాదులుగలుగ వచ్చును.

ఇట్లుమరణము గలిగేవారికి శాస్త్రములలో అనియతాయుష్క-లనిచెప్పి యుండునది- ఎట్లనగా యుద్ధాదులయందును మారి ప్లేరి మొదలైనవాట్లయందును సంఘాతమరణాదులు గలుగుచున్నవి-ఇవి- అదృష్టము వలనగలిగినవంటె అదృష్టముయొక్క- శుభాశుభ ఫలానుభవ కాలములను తెలుపునది జ్యోతిశ్శాస్త్రమని చెప్పుచున్నారే- పైరీతిని వచ్చురోగములకేమి - మరణములకేమి- ఆజాతకశాస్త్రములలో-సంఘాతమరణాదులకేమి- గతి చెప్పబడియున్నదా కాబట్టియిట్టివాట్లకే పురుషప్రయత్నాదులు నౌషధములు చెప్పబడియుండెను- ఇవిగాకఅపమృత్యుపరిహారముగ దానహోమ మంత్రాదులుచెప్పి యుండెవి - ఇవిగాకకలుగువాట్లకేమి హఠాత్తుగాను అప్రయత్నముగాను సిద్ధించు కార్యములకేమి-అదృష్టమును ఒప్పి తీరవలెను- ఆఅదృష్టమునకు సర్వజ్ఞమైన కారణము తెలియకపోయినను వీట్లకు హేతువు తెలియుటు ఇట్టి యనేకసాధక బాధకములు ఉభయులకునుండినను యుండవి శాస్త్రాంతర మే మన్నను.

పురుషునికి దేవుడు కరణ కళేబరములనిచ్చి యనుభవించుటకు విషయములనిచ్చి యున్నందువలన బ్రయత్నాంశములలో జీవుడుస్వతం

తుడనియు ఫలమును దేవుడు యివ్వవలసినదిగనుక యీవిషయములో నస్వతంత్రుడనియు ఐతే దేవుడు కొన్నింటికి సద్వారముగాను కొన్నింటికి- అద్వారముగాను ఫలములనిచ్చుచున్నాడని చెప్పటమేలు ఇందువలన దేవుడున్నాడని యాస్తికబుద్ధితో లోకహితకార్యములు చేయుటకును- నిషిద్ధకార్యములు చేయకుండుటకును హేతువగుచున్నది- కాబట్టిజీవుడు ప్రయత్నాంశములో స్వతంత్రుడనియుఫల ప్రాప్త్యంశములో పరతంత్రు డనియు చెప్పటయుక్తముగా నున్నదిఇది ఇందలి రాద్ధాంతము.

—(*) { సతర్మణము లేవి - అసతర్మణము లేవి-అనుసందిగ్ధమునకు రాద్ధాంతము. } (*)—

హిందూవేద మతమువారు, పూర్వము, బ్రాహ్మణులు సహా, గోమాంసభక్షణము, పునర్వివాహము- నియోగము, మొదలైనవి, చేయుచుండిరి-ఇప్పుడు మానివేసిరి- కొందరు మాతులకన్యను, వివాహమాడుచుండిరి- కొందరు,నిషేధించి యుండిరి- మధ్యదేశములో, శిల్పులు, గోమాంసము భక్షించుటయు- పూర్వదేశమువారు , మత్స్యములను భక్షించుటయు- స్త్రీలు వ్యభిచరించుటయు-నుత్తర దేశములోమద్యపానము చేయుటయు-రజస్వలాస్త్రీలను కడగా నుంచక స్పృశించుటయు దోషావహములుగావని మనువుచెప్పియున్నాడు మఱియు దక్షిణదేశములోబ్రాహ్మణులు పర్యుషితాన్నమును- ఆపణపృథుకములనుభక్షించుచున్నారు- ఔత్తరీ[illegible] చర్మభస్త్రికా జలపానము జేయుచున్నారు-హవ్యకవ్యములలో మాత్రము, ఒకటి, రెండుభేదములమత్స్యములను భక్షించవచ్చును- అవియుతక్కిన కాలములలో భక్షించ గూడదు- తుదకుమత్స్యములను తిను జలపక్షులుకూడ అభక్ష్యములని మ

న్యాదులు చెప్పియుండగా బ్రాహ్మణులు-వైశ్యులు తప్ప తక్కిన వారందరు ద్వివిధమత్స్యములను- అన్నికాలములలో- అన్నిదేశములలో- ప్రాయశః భక్షించుచున్నారు-దక్షిణదేశములో, బ్రాహ్మణులు - వైశ్యులు-దప్ప- తక్కినవారు- కోడిని భక్షించుచున్నారు.

ఇట్టివి దేశభేదములచేతను- కాలభేదములచేతను-అవే సద్ధర్మములని వారువారు నాయాదేశకాలములయందు ఆచరించుచున్నారు - కడమ వేదమతములవారు పినతండ్రి పినతల్లి కొమార్తెలను-వివాహమాడుచున్నారు ఇట్టివి యాయామతస్థులు సద్ధర్మములని యాచరించుచున్నారు- వారువారు నేర్పరచుకొని యాచరించు పరస్పర విరుద్ధధర్మము లెట్లు పుణ్యహేతువులగును- దేవుడేర్పరచినవైతే అందరికి-దండ్రియైన దేవుడు- కాలదేశములచేతనైతేనేమి మతభేదముల చేతనైతేనేమి- పక్షపాతములుగాను- అవ్యవస్థితములుగాను-[illegible] విరూపకములైన యిట్టిధర్మముల నేర్పరచునా. ఈసందిగ్ధమునకు రాద్ధాంతము.

ఏధర్మాధర్మములు దేవుడేర్పరచినవి గావు వారువారును ఆయా కాలదేశమతభేదములచేత ఏర్పరచుకొన్నవేను. ఐతే దేవుడు పుణ్యపాపములకు ఫలములనీయవచ్చును. ఏలనంటే ఎవ్వరును స్వేచ్ఛాప్రకారం ఏర్పరచుకొన్న సదసత్కర్మములకు వాటివాటికి ననురూపములైన రక్షాశిక్షలు దేవుడు చేయునని యేర్పరచుకొన్నారు. గానవారివారల యభిసంధి ప్రకారముగ దేవుడు శిక్షారక్షాదుల చేయును- ఐతేవారు గారు నేర్పరచుకొన్నప్రకారముగ శిక్షారక్షాదులు దేవుడు చేయుటకు నిమిత్తమేమని యొక శంక దోచును- ఇందుకు న్యాయము-వారువారును ఈయా కార్యములు చేసితే దేవుడు రక్షించునని చెప్పుచున్నాడనునట్టియా సైక

బుద్ధితో జేయుచున్నారుగనుక వారియందు దేవునికి ప్రీతిగలిగి రక్షించు చున్నాడు.

అసత్కార్యములని వారివారిపూర్వీకాచారములలో నిషేధింపబడియు దేవుడులేడను నాస్తికబుద్ధితో తనయిష్టప్రకారముగ జేయుచున్నాడు గనుక దేవునికి కోపమువచ్చి శిక్షింపవచ్చును.

ఈహేతువులచేత వారివారిపితృపితామహ ప్రపితామహాచరితములైన సద్ధర్మములే సత్కర్మములని యెంచి అవియాచరించుటయు క్రమము-

ఇదియిందలి రాద్ధాంతము.

—(*) సత్కర్మ దుష్కర్మ ఫలరూప పుణ్యపాపానుభవములు చేయుటకుస్వర్గనరకములున్నవా అట్టిస్వర్గనరకము లనుభవించుపితరులకు తిధులుపెట్టితే వారువచ్చి భుజించుటయెట్లు అనుసందిగ్ధమునకు రాద్ధాంతము. (*)—

సత్కర్మములయొక్కయు. అసత్కర్మములయొక్కయు-వివరము పైన వ్రాసియున్నాము- అట్టి సదసత్కర్మములయొక్క ఫలానుభవము జేయుటకు- స్వర్గనరకము లున్నవనిగాని- లేకజన్మాంతరములోనే- ఐశ్వర్యదారిద్ర్య - ఆరోగ్య రోగాదులవలన- నాయాఫలము లనుభవించుటగాని యున్నదని చెప్పుటకు పూర్వజన్మస్మృతియెవ్వారికి లేనందున వీట్లసంగతులు నిశ్చయించుటకు నెవ్వారికి సాధ్యముగాదు - శాస్త్రములలో చూడబోతే - ఆయామతవేద శాస్త్రములలో పరస్పర విరుద్ధములుగా నానావిధములుగా జెప్పి యున్నారు-యిందువలన పైనవ్రాసినప్రకారము సదసత్కర్మము లనుసవి వారివారి అభిసంధినిబట్టి దేవునికి ప్రీత్యప్రీతులుగలిగి శిక్షారక్షాదులు.

చేయుటలో స్వర్గనరకముల్పేర్పఱచి- అక్కడజేయునో- లేకజన్మాంతరములలో నిక్కడనే రోగరాజ్యాదిరూపముగా జేయునో యిదిచెప్పుటకు యెవ్వరికి శక్యముగాదు- ఎక్కడనైనాగాని శిక్షారక్షణలు చేయుచున్నాడని చెప్పుటకిభయపడి సత్కార్యములు జేయుటయుక్తము.

పితరులు తిథులయందువచ్చి పిండాదులుభుజింతురారని చెప్పుటకు యేమాత్రము యుక్తిచాలదు- ఇందువలన వారువచ్చునెడల స్వర్గనరకములలో నుండువారికి లీవుకావలెను- లేక జన్మాంతరములలో నుండు వారెట్లువత్తురు- ఇందువలన పురాణమహాత్మ్యదియానులు ఈ సంగతియొప్పలేదు ఐతె కులాచారప్రకారము పితృప్రీతిగామనుష్యులకు అన్నవస్త్రాదులను యిచ్చుట- లోకోపకారముగానున్నది- యిందువలన దేవునికిప్రీతిగలిగి- అపితరులకు- వారువచ్చుటఎట్లుండినా- దేవుడు వారలకుమేలు, గలుగచేయును. యిందువల్ల నేతురికలు, దేవునికిప్రీతిగా నన్నాదులితరులకిచ్చి- అట్టివాని తనపితరులకు చేర్చుమని దేవునిప్రార్థించుచున్నారు- యిదియే,(ఫాయితా) అనిచెప్పుచున్నారు. యింతేగాక హిందువులును తిథిపెట్టినవెనుక (పితృరూపి శ్రీజనార్దననఃప్రీయతామ్) అనిచెప్పుచున్నారు- యిందువలనపితృపితామహప్రపితామహాచరితము ననుసరించి పితృకార్యములు చేయుచుండుటయే యుక్తము.

యిదియిందలి రాద్ధాంతము.

(*) మోక్షమనునది, కలదా- లేదా అది ఎట్టిది - అనుసందిగ్ధమునకు రాద్ధాంతము. (*)

మోక్షమనునదియిట్టిదని చూచివచ్చిచెప్పినవారు లేరుగాన నెవ్వరికిని తెలియదు- దేవుడును యిట్టిదనిచెప్పలేదు- ఐతేవారువారుస్వా

లోక్యసామీప్య- సారూప్య- సాయుజ్యములే మోక్షములనియు- జీవుడు పైకె బోవుచుండుటయే, మోక్షమనియు- సుఖదుఃఖానుభవమునకు హేతువగు తన యంతఃకరణమును నశింపచేసుకొనుటయే మోక్షమనియు- స్వర్గమునను భవించుటయే, మోక్షమనియు, నిట్లు నానావిధములుగా జెప్పుచున్నారు, ఇందువలననిర్ధారణ తెలియకగదా యిట్లుచెప్పుచున్నారు ఐతే సమష్టికిబంధము దుఃఖహేతు వనియు, మోక్షమనగా, ఆబంధమువీడుటయనియు, ఈమోక్షముగలుగుటకు వారివారిమతరీత్యా, యందు మంచియత్నములు చేయవలయుననియుం జెప్పుచున్నారు, ఇందువలన శాశ్వత సుఖము గలుగుచున్నదనియు చెప్పుచున్నారు.

కాబట్టి మోక్షము లేదనుటకంటే గలదనుటయుక్తము, ఇందువలన మోక్షముసంపాదించవలెనని భూతహింసాది కార్యములునివర్తించిన తాకార్యములుచేయుటకు హేతువగుచున్నది.

ఇదియిందలి రాద్ధాంతము.

—(*) { మోక్షోపాయము-భక్తియూ- తత్త్వజ్ఞానమూ- బ్రహ్మాద్వితీయజ్ఞానమూ-అభ్యాసమూ-యోగాదులూ- ప్రపత్తియూ - అనుసందిగ్ధములకురాద్ధాంతము. } (*)—

మోక్షోపాయము భక్తియని చెప్పువారు దేవునికి- రూపమును. లోకమును-నున్నవి- ఉపాసనా తారతమ్య ప్రకారముగ.

సాలోక్యము- అనగా- దేవునిలోకప్రాప్తి.

సామీప్యము= అనగా- దేవునిలోకములో దేవుని సమీపమునకు బోవుట.

సారూప్యము- అనగా- ఆదేవునియొకరూపమువంటి రూప

ముఖీనికిగలుగుట.

సాయుజ్యము= అనగా- ఆదేవునిలోఁజేరుటగాని సమానసుఖం
బుగలుగుటగాని యందురు.

దీనికిఉపాయము తైలధారవలెనెడతెగకుండ చిత్తమునుదేవుని యందుంచి తద్రూపమునుధ్యానించుట- ఈధ్యానతారతమ్యమును బట్టి పైమోక్షములు దేవునిదయవలన గలుగుచున్నవని మోక్షోపాయముభక్తియనువారు చెప్పుచున్నారు.

౨ మోక్షోపాయము జ్ఞానమనువారు.

౨౪ తత్త్వములతోఁ శరీరమేర్పడి.

౨౫ తత్త్వముజీవుడు

౨౬ తత్త్వముబ్రహ్మమని నిశ్చయించువారు.

ఇందువలన కార్యకారణకర్తృత్వములు శరీరనిష్ఠములుగాఅంతఃకరణపర్యంతమేర్పడి పోవుచున్నవి, గనుక- జీవునికి కర్తృత్వాదులు సంభవింపవుగావున, పుణ్యపాపములకుజీవుడు భోక్తగానందున జీవునికినవి, యంటకపోవుటవలన మోక్షము గలుగుచున్నదని తత్త్వజ్ఞానము మోక్షోపాయమని చెప్పువారుచెప్పుచున్నారు.

౩ మోక్షోపాయము బ్రహ్మాద్వితీయజ్ఞానమనువారు-(బ్రహ్మసత్యం-జగన్మిథ్యా) అనిజీవబ్రహ్మైక్యాను సంధానము చేయువారు. తనజీవుడు బ్రహ్మమనియు తక్కినవి- అనగా- తనఅంతఃకరణము మొదలుగాగలవి- మిథ్యలనియుంజెప్పుటవలన భ్రాంతివలనందోచు ప్రపంచములోఁజేయుకార్యములు మిథ్యలేగనుకపుణ్యపాపములు, తనకంటవనియు - ఇందువలనదనకు- అజ్ఞాననివృత్తిగలిగి, తానుబ్రహ్మ మగుచున్నాడనియు- మోక్షోపాయము బ్రహ్మాద్వితీయజ్ఞానమనువారు చెప్పుచున్నారు.

౪ మోక్షోపాయము లక్ష్యములని చెప్పువారు- కంటిలో పాపల
ముగాజూచువారును- శాంభవీ- షణ్ముఖీ- ముద్రాదులవలన తోచ
తేజస్సులు లక్ష్యములుగా జూచువారును- చెవులుమూసికొని ప్రాణ
షము- లక్ష్యముగావినువారును- షడ్విధసమాధులలో నిర్వికల్ప సమ
లోమనస్సుయొక్క- ఏకాగ్రతవలనగలుగు- సుఖములక్ష్యముగా నె
వారునునిట్టివారు- ఆలక్ష్యములే బ్రహ్మమనియు- లక్ష్యముజూచుటయే
హ్మ సాక్షాత్కారము గనుక లక్ష్యమే మోక్షోపాయమని చెప్పు
న్నారు.

౫ మోక్షోపాయము- హఠయోగమని చెప్పువారు- ప్రాణాపా
నానాది వాయువులను, రేచకపూరక కుంభకాదులచేత స్వాధీన
చుకొని సమాధిలో బ్రహ్మరంధ్రమునుండి ప్రాణమును - విడుచువా
ఇందువలన అర్చిరాదిగతిగా నూర్ధ్వలోకాదులుగలిగి మోక్షమ
లుగుచున్నదని చెప్పుచున్నారు.

౬ మోక్షోపాయము మంత్రయోగమనువారు, శ్వాసను, సోహ
ను అజపామంత్రమును జపించుచూ, మూలాధార, స్వాధిష్ఠాన-
పూరక, అనాహత- విశుద్ధ- సహస్రార - చక్రములయొక్క అధి
దేవతలున్నారని వారలకు కొన్నికొన్నిలెక్క జపము సమర్పిం
నుపాసించువారు.

వీరలు యిట్లుజపము సమర్పించుటయును మంత్రయోగమే
క్షోపాయమని చెప్పుచున్నారు, మరియునిట్లనె హృదయ కమలమ
అష్టదళములున్నవని ఆదళములయందు కొన్ని అక్షరములనుంచి జప
వారు మొదలగువారును ఇందులోనే జేరినవారు.

౭ మోక్షోపాయము - లంబికాయోగమనువారు - తననాల

అంగిలికి అభ్యాసము చేత నానిపి కొంత శ్వాస నిరోధము జేసి దాని వలన గలుగు మైకము బ్రహ్మ మనువారు.

౯ మోక్షోపాయము ప్రపత్తియనువారు సమస్తమునకు దేవుడు కారణముగనుక నీవెగతియని సాధనాంతరములను విడిచి దృఢవిశ్వాసముతో నుండే దేవునికి దయగలిగి ఆయనే మోక్షమును గలుగజేయుచున్నాడని చెప్పవారు.

ఇట్లు మోక్షోపాయమును జెప్పవారిలో నింకననేక భేదము లున్నవి.

ఈసందిగ్ధమునకు రాద్ధాంతము.

ఎట్లయిన నివియన్నియు బ్రహ్మ విషయకమైనమతి గలుగుటకు హేతువు లగుచున్నవి గాన యుక్తమైన వేను ఐతే,

౧ మోక్షోపాయము భక్తి యనువారు బ్రహ్మమునకు రూపాదులని చెప్పెదరు- పరిపూర్ణునికి రూపాదులెట్లు గలుగును.

౨ ౨౪ తత్త్వములు తాను కానని - ౨౫ తత్త్వము తానని యను టవలన గర్తృత్వము నివర్తించి కార్యములను మానినా డు ట్టివాడు కనుపించుచున్నాడా- ఉత్తవగు నిట్టి భావనలతో మోక్ష ము గలుగునట్లు దేవుడు నిర్ణయించితే కావలెను-

3 మోక్షోపాయము (అహంబ్రహ్మాస్మి) అను బ్రహ్మాద్వైతియు జ్ఞా నమనువారు బ్రహ్మమైన తనకు నజ్ఞాన దుఃఖాదులు భ్రాంతి గా నైనను గలవని యొప్పవలసియున్నది- సచ్చిదానానంద స్వరూపు డైన బ్రహ్మమె తానైతె అజ్ఞాన దుఃఖాదులు ఎట్లుగానైనను గలు గవచ్చునా.

౪ ఐక్యము బ్రహ్మమనువారు, తనయింద్రియ సన్నికర్షణముల...

మనస్సునేకాగ్రత చేయుటచేగలుగు సుఖము మొదలైన లక్ష్యము
లు బ్రహ్మమనుచున్నారే- తనయింద్రియ సన్నికర్షణము వలన గ
లుగులక్ష్యాదులు బ్రహ్మమెట్లగును.

౫ ప్రాణాయామాది రూపములైన యోగములచేత బ్రహ్మప్రాప్తి
కలుగుననువారు తాను ప్రాణాపానముల నేకముజేసి శ్రమపడి తి
పులుతీసికొని ప్రాణము పోగొట్టుకొనుటయే గానివీట్లవలన పుణ్య
పాపసంబంధము పోవుట బ్రహ్మమెట్లగును.

౬ అజపామంత్రము- అనగా దినమునకుగలుగు- ౨౧౬౦౦- శ్వాసల
ను ఆధారచక్రముల యొక్క-అధిష్ఠాన దేవత లనివారుచెప్పు దేవత
లకు, కొన్నికొన్ని సమర్పించడము యిది అంతా తనభావనే గాని-
వేఱుగాదు- భావనా ప్రకారము నాధారచక్రములయందు రూప
భ్రమ గలుగుచున్నది- ఇందువలన ప్రయోజనములేదు

౭ లంబికాయోగము- తననాలుకను - అడుగునకోసి అంగిలిరంధ్రము
నకు - శ్రమపడిబోనువుటయే గాని అందువలన కొంత శ్వాసని
రోధము గలిగి సుఖము గలిగితే ఆసుఖము పోటువగునా

౮ ఇంకనేమంటే మోక్షోపాయము ప్రపత్తియనువారు చెప్పునట్లు క
ర్తను దేవుడని యెంచి-అదృష్టఫల సాధక కార్యములయందు సాధ
నాంతరములన్నివిడిచి అదియేగతియని నమ్మియుండుట యనగా తా
నెట్లైన [illegible] లోకము [illegible]
[illegible] ప్రపత్తి [illegible]
నెప్పటివలె ఎందువల్లనంటే తనను తల్లి గర్భమునందుండగా యె
వడురక్షించినాడో- వాడిప్పుడును రక్షించక మానడు -
వాడే గతియని నమ్మియుండి దేవతాంతర సాధనాంతరములు గా
క శరణాగతి చేయుచున్నాము గనుక సర్వేశ్వరుడు రక్షించును

దేవుడే యిసంతోషిన ఆ యనరక్షించునుగనుక యింతియై మాన్యుడై తా
ప్పవచ్చును- ఇది ౧౦ వ రాద్ధాంతము,

(✿) మోక్షమునకు యత్నించువాడు ఈహలోక యాదులను వదల వలెనా లేదా- అను సందేహమునకు రాద్ధాంతము. (✿)

ఈహలోక సంబంధమైన దారాపుత్రధన మాదులను వదలి వైరాగ్యము, చేసితేనే గాని మోక్షముసిద్ధింపదని బహుమంది మతస్థులుచెప్పుచున్నారు ఈ పక్షములో జీవునికి దేవుడు కరణ కళేబరముల నిచ్చివిషయములను గల్పించుట దీనియందాసక్తి గలవాడై మోక్షమును కర్హుడుగాకుండు నటుల లోకులను మోసముచేయుటకు సృజించినట్లగును మరియు నట్లు త్యజించిన యెడల దేవుని లీలా విహారార్థమైన ప్రపంచమును క్షీణింప జేసిన ట్లగును గనుక నానియమము దేవునికి నిషేధము వచ్చును- దేవుని దయారానిదే భక్తిద్వారకముగాగాని జ్ఞానద్వారకముగా గాని ఏనికి మోక్షము గలుగునా. కాబట్టి దేవుడు గలుగ జేసినకరణ కళేబరములకు- ననుకూలమై యావశ్యకములైన విషయములను అనుభవింపవలసినదేను. వీడు జన్మము నెత్తినందుకు నిది సాఫల్యకము - ఇంతేయింద్రియాదులు డిగినంటిన వృద్ధాప్యములో విషయాదులయందు విరక్తి తనంతటనే నివర్తించినట్లు సర్వానుసక్తినిష్ఠుడుగాగాని జ్ఞాననిష్ఠుడుగా గాని యుండువానికి దసంకోట విషయమై వైరాగ్యము గలిగితే గలుగ వచ్చును.

ఇది సాధారణ రాద్ధాంతము.

(సందిగ్ధతత్త్వరాద్ధాంతము.)

—(*) {శౌచాచారాదులు-పరమును గురించి యావశ్యకములా- కావా అను సందిగ్ధమునకు రాద్ధాంతము.} (*)—

శౌచాచారాదులు పుణ్యహేతువులయ్యేనేని యేకరీతిగా నుండవలెను- ఇందువలన అన్ని జాతులకు నన్ని సమయములలో నొకటిగానే శాస్త్రములలో వ్రాసియుండవలెను అట్లులేదు మఱియు దేహశక్తకాలములయందును- శౌచాచారాదులు జరుపుకొనుటకు వలనులేని దేశకాలముల యందును సంకోచముచేసి యున్నవి ఇంతేగాక ఆశ్రమభేదముల చేతను వేఱువేఱుగా జెప్పబడియున్నవి ఇతరమతములందు భిన్నభిన్నములుగా జెప్పియున్నారు - ఏకరీతిగ లేదు ఇందువలన పుణ్యహేతువులని చెప్పగూడదు - ఇందుకునిదర్శనము - శ్లోకము- మలమాంసమయం దేహం స్వయమత్యాశుచిస్స్మృతం । శుద్ధింసర్వైరతత్తోయాద్యై రహో - అజ్ఞజనాజ్ఞతా॥ అని శ్రీశంకరాచార్యుల వారును మహావాక్యదర్పణమను గ్రంథములో వ్రాసియున్నారు - ఇకనేమంటే యైహిక ప్రయోజన హేతుకల్పనము చేయవలయును - వైద్యశాస్త్రములలో జెప్పబడియున్న ప్రకారముగ - దేహారోగ్యమునకును - అసహ్యనివృత్తికిని - దుర్గంధనివృత్తికిని - జెప్పినట్లు గనుపడుచున్నది - అట్లుగాకపోతే పైనకడిగితే నేమి, కడుపులో మలమూత్రాదులుండగా- ఇంతేగాక ఋషులు అనేకసంవత్సరములు కూర్చుండి యేకాగ్రముగా దపస్సు చేసినారని యున్నదే అప్పుడు వారికి శౌచాచారాదులు లేనికతన పాపము గలుగవలసివచ్చును- కాబట్టి పరమునుగురించి శౌచాచారాదులు అనావశ్యకములనియే చెప్పవలెను- వైద్యశాస్త్రప్రకారముగ దేహారోగ్యాదులుగలుగుటందుకు మనకు నదుపటినాకి [illegible] లేకుండుటయు ముఖ్యములుగా

నున్నవి- మఱియువిశేషకాలమునఆచారమునందు దేహమును, మఱిపుట చేత ఆకాలముదుర్విషయాదులయందు వినియోగపడకుండుటయు సం దువలన దుర్విషయము లభ్యస్తములుగాకుండుటయు- మనస్సునశ్వ... సంకేమఱుగుటయును- ఈముఖ్యములైనగుణములు గలుగుచున్నవి- ... తేపరమునకునవి ముఖ్యములైనవిగాకపోయినను పైగుణములనుబట్టి ... చాచారాదులను మితముగానుంచుకొనుట మేలు.

ఇదియిందలి రాద్ధాంతము.

—(*) బ్రహ్మక్షత్రియాది జాతులు శరీరనిష్ఠములా - లే క బ్రహ్మావయవోత్పత్తి నిష్ఠములా - వృత్తి ని ష్ఠములా - ... నిష్ఠములా - సంకేత నిష్ఠము లా- అనుసందిగ్ధమునకు రాద్ధాంతము. (*)—

బ్రహ్మక్షత్రియాదిజాతులు- మన వేదమతమువారు వ్రాసికొన్నా రేగాని- యితర వేదమతములవారు అంతగావ్రాయలేదు-

మొదటచతుర్ముఖ బ్రహ్మముఖాద్యవయవములవలన బుట్టినందు ని వాటియుత్పత్తిస్థానములనుబట్టి- క్రమముగా హెచ్చుతక్కువలుగా జాతులేర్పడెనవంటే- దక్షుడు మొదలైనవారు- చతుర్ముఖ బ్రహ్మపా దాంగుష్ఠములో బుట్టినట్లున్నదే- శూద్రుడు పాదములోబుట్టితే వ్రేలి లోబుట్టినవాడు అంతకుతక్కువకావలెనే ఆపక్షములో దక్షుడు శూ ద్రునికంటే తక్కువైనవాడేనా— ఇంతేగాక భాగవతములో నవమ స్కంధములోననేకమంది రాజులు బ్రాహ్మణులైనట్లున్నది- గాన బ్ర హ్మావయవోత్పత్తి నిష్ఠములనిగాని- అదిమొదలుకొని ఆయాపనోత్పన్న ... నిష్ఠములనిగాని చెప్పగూడదు.

మఱియు బురుషసూక్తప్రకారముగ విష్ణువుయొక్క ముఖ్యా[illegible]వయవములలో నాలుగుజాతులుపుట్టినవని చెప్పునెడల విష్ణువుయొక్క పాదములలోబుట్టినవాడు శూద్రుడాయెనే- గంగయువిష్ణుపాదములలో బుట్టినట్లున్నదే శూద్రుడునుగంగవలె ప్రభావముగలవాడు గావలసి వచ్చును- వృత్తినిష్ఠములయ్యెడునెడల పరస్పరవృత్తులు మారుచుండు తే జంతుబుమార్పులు గావలసివచ్చును- అట్లులేదు.

జ్ఞానసిద్ధములంటే జ్ఞానాధిక్యము వలన శాస్త్రములలో బ్రాహ్మణత్వసిద్ధి చెప్పబడియున్నదేగాని- అట్లు ఇతరజాతులకు చెప్పబడియుండలేదు.

కాబట్టి పైనవ్రాసినప్రకారముగ, జాతినిర్ణయము చేయుటకంటెను- యాయావృత్తులుచేయుటకు మనువేర్పఱచినసంకేతనిష్ఠము లుగానుండును- అది [illegible] తత్తజ్జాత్యవృత్తినిష్ఠములై వ్యవహా[illegible] లగుచున్నవనిచెప్పుట మేలు.

ఇదియుందలి రాద్ధాంతము.

(౯) రూపములోకముగలిగిదేవుడుపరిచ్ఛిన్నుడుగానుండును
వాడా- లేక-అవ్యక్తుడైసర్వశక్తులుగలిగిపరిపూర్ణుడు (౯)
గానుండువాడా అనుసందిగ్ధమునకురాద్ధాంతము.

అనేకమతవేదములలో దేవుడు- అవ్యక్తుడు పరిపూర్ణుడునని చెప్పబడియున్నది.

కొన్నిమత వేదములలోమాత్రము దేవునికి నాకమపరాబద్ధ స్థానలోకములున్నట్టి [illegible] చెప్పబడియున్నది- రూపములోకగలిగి పరిచ్ఛిన్నతగలిగినను [illegible] గుణములైన జ్ఞాన

శక్తులేయుండవలెను అట్లుండునెడలసర్వజీవకర్మసాక్షిత్వము సర్వజీవాదృష్టానుసార ఫలప్రదాతృత్వము నెట్లుసిద్ధించును.

వారిక్రింది దేవతలవలన దెలిసికొని జేయుచున్నాడనునెడల వారిక్రింది దేవతలు పరిచ్ఛిన్నజ్ఞానశక్తులుగలవారుగా నుండటచేత వారికి నియసాధ్యమేను- ఏలనంటెజీవుడొకడింటికి నింద్రియాధిష్ఠానదేవతలున్నారని చెప్పుప్రకారముగ ననేకదేవతలుండవలసివచ్చును- అక్కడికి దేవతానంత్యముగలుగును- లేదుఆదేవతలకే అన్నిజీవుల యింద్రియాధిష్ఠానములుగానుండి ఫలములనిచ్చుటకు శక్తియున్నదనునెడల - ఆదేవతలనేలయొప్పవలెను- అన్నిశక్తులుభగవంతునికే యున్నవని, చెప్పవచ్చును. అప్పటికిదేవతలతోనే అగత్యములేదు-ఇన్నిటికిపరిచ్ఛిన్నుడుగా నుండుదేవునికి నపరిచ్ఛిన్నశక్తులున్నవని చెప్పుట ప్రత్యక్షానుమాన ప్రమాణయుక్తులకు విరోధముగానున్నయది ఐతే [illegible] అపరిచ్ఛిన్నశక్తులుగలవాడే- ఇచ్ఛచేత రూపధారణాదులు చేసినాడను [illegible] చెప్ప గూడదు- అంటే- ఆపక్షములో శరీరధారులైన [illegible] పాసమైథున నిద్రా మరణాదుల నొప్పవలెను అప్పటికి అజ్ఞానదుఃఖాదుల నొప్పవలెను. ఈయుక్తియే గాక భగవంతునికి బ్రహ్మ విష్ణు మహేశ్వరాది రూపములును- లోకములును గృహభార్యాదులును - యున్నవని చెప్పు హిందూమతశాస్త్రములలోనే [illegible] కులలకు అజ్ఞానదుఃఖనిద్రా మైథునమరణాదు లున్నట్లు చెప [illegible] యున్నవి ఈసంగతులు [illegible] ములో [illegible] దిగ్ధము లనుట.) అనువిషయ వివరణములో [illegible]

కాబట్టి యీవిరోధమువలన దేవునికి- రూపము - లోకమును- గృహభార్యాదులున్నాయని పరిచ్ఛిన్నుడుగా నున్నాడని చెప్పటకంటె- [illegible] సర్వజ్ఞుడై- సర్వసాక్షియై- సర్వఫలప్ర

దాతయై- సర్వశక్తిగలిగి సత్యజ్ఞానానందాదిస్వరూపుడుగా నున్నా
నిచెప్పుటమేలు.

ఇదియిందలి రాద్ధాంతము.

—(*) {బ్రహ్మమునకు నవతారములుగలవా- లేవా- అట్టియవతారరూప నామస్మరణాదులవలన మేలుగలదా- లేదా- అనుసందిగ్ధములకురాద్ధాంతము.} (*)-

బ్రహ్మముసర్వశక్తులుగలవాడు గనుక అవతారములనెత్తవ
ను- ఐతేరావణాదిదుష్టుల, సంహరించుటకు, అనిచెప్పుట - న్యాం
ముగాదు ఏలనంటేసంకల్పమాత్రముతోనే యీపనికావచ్చును - ః
లీలార్థముగా నవతరించియుండవలెను- మనవలెనే అజ్ఞానదుఃఖాది
నుభవించినట్లున్నది- యీసందేహముచేతనే ఋషులకు రామకృష్ణ
భగవదవతారములని నిశ్చయమైనట్లుతోచదు, నిశ్చయమైతే రామ
ష్ణాదులకు ఆపత్తులువచ్చినప్పుడు ఋషులువచ్చిపరిహారము చెప్పిన
న్నది- ఇంతేగాక వారివారినామమును దత్తన్మూర్త్యభిసంధితో
రించితేచాలునే- అట్లుగాక కృష్ణనామ రామనామాదులకు నాం
పురాణములలోనే- పరబ్రహ్మప్రతిపాదకముగా వ్యుత్పత్తివ్రాయు
ల, ఇట్లనే, శ్రీరంగవేంకటాచలాద్యచ్చలనామములకు పరబ్రహ్మ
ముగా వ్యుత్పత్తి వ్రాసియున్నారు- యిందువలనవారలు , భగ
తులైనను, గాకపోయినను , పరబ్రహ్మమును ప్రతిపాదించునట్టి
ర్థానుసంధానముతో, రామకృష్ణాదుల నామములనుస్మరించిన
డల భగవత్ప్రీతికరములుగా నుండవలెనని పురాణవక్తలుచెప్పియు
దురు.

సమష్టికి, రామ కృష్ణాదులు, మహిమ వలన, భగవద్విభూతు లుగా నుండవచ్చును - ఇట్లు గీతలలో జెప్ప బడియున్నది- కాబట్టి-ఆ నామములు పర బ్రహ్మ వాచకములుగా అర్థముచేసి బ్రహ్మాభిసంధి తో స్మరించుట యుక్తము. ఇది యిందలి రాద్ధాంతము.

—(*) {విగ్రహారాధన చేయ వచ్చునా - కూడ దా-అను సందిగ్ధమునకు రాద్ధాంతము-} (*)—

విగ్రహారాధన మందబుద్ధులకు విధించినదిగాను - ఇందుకు వి రోధముగా - శ్రీరంగ వేంకటాచల మూర్తులను బ్రహ్మాదులు నారా ధించి నట్లుగాను హిందూమత శాస్త్రములలోనే చెప్పబడి యున్న ది- మఱియు భగవద్విషయకమైనమతి గలుగుటకు నవ్యక్తరూపోపాస నము కష్టమనియు - సాలంబన ధ్యానాదులు సులభము లనియు నిం తే భేదము భగవద్గీతలలో జెప్ప బడి యున్నది- ఇంతేగాక శాస్త్రముల లో శివ నారాయణాది రూపములున్నట్లు చెప్పియున్నారు- ఒకభగ వంతునికే సృష్టి స్థిత్యంత కార్యము లుండుటచేత నాలింబట్టి యీ త్రి మూర్తి- రూప కల్పనము పురంజనోపాఖ్యానమువలె జేసి యున్నద నియు జెప్పియున్నారు- ఉపాసకులకు సౌలభ్యార్థముగా బ్రహ్మము నకు రూప కల్పనము జేసినట్లు ఉపనిషత్తులో జెప్పబడి యున్నది- ఈ సంగతులు మనస్మార్తుల్లములలో శివనారాయణాది రూపములు సందిగ్ధ ములను దానిలోనే చూడుడు. ఈసందిగ్ధమునకు రాద్ధాంతము.

మందబుద్ధులుగా నుండువారికే మానసిక ధ్యానధారణాదులకు విగ్రహారాధన చేయుట యుక్తము- జ్ఞానులైనను మానసమునందు స వ్యక్త పరిపూర్ణ బ్రహ్మ నిష్ఠ యుండినను ఎట్లు రాజునందు భగవ ద్విభూతి యున్నదని గౌరవించు చున్నారో. అలాగునే- ఆవిగ్రహాదియా

(౫)

ప లోహ పాషాణాదుల యందు భగవద్విభూతి యున్నదని వందనా దులు చేయ వచ్చును- అట్లుగాని యెడల మందబుద్ధులకు భగవన్నిష్ఠత ప్పిపోవును ఎట్లయినను భగవద్విషయకముగా మతినుంచుటకు గారణ ములగుచున్నవి- జీవుల జ్ఞాన తారతమ్యాను సారముగ భగవంతునికి వారలయందు ప్రీతి గలుగుటకు సందేహము లేదు ఎట్లన కొందఱు శి వుడు, కొందఱు విష్ణువు- కొందఱు- ఖుదా- కొందఱు-యహోవా , కారణమని వారివారి వేద ప్రమాణములచేత నుపాసించినను వీరలను జగత్కారణత్వ బుద్ధితో నుపాసించు చున్నారు గనుకను-దేవునికిరూ ప నామములు లేవు గనుకను - ఉపాసకులు కారణత్వాభిసంధితోను పాసించు చున్నారు గనుకను - వీరలకు నామ రూపాదులయందుపొ రబాటుండినను దేవునికి పొరబాటులేనందున తనయందు వారలకుగలి గిన యభిసంధికి సంతోషించి దాని కనురూపమైన ఫలమునిచ్చుచున్నా డు అట్లు లోహ పాషాణాదులు భగవద్రూపములు కాకపోయినను భగవద్బుద్ధితో వందనాదులు చేయు చున్నారు-గనుక సర్వవ్యాపకుడై నందున నచ్చోటను భగవంతు డుండుటను బట్టి- భగవంతునికి దయగ లిగి వాడివాడి నిష్ఠ ననుసరించి ఫలముల నిచ్చును - ఇవి యిందలి రా ద్ధాంతము.

—(※) జగత్తు సత్యమా మిథ్యయా- అనుసందిగ్ధమునకు రాద్ధాంతము. (※)—

సత్యము- అనగా- నుండు వస్తువు- అసత్యము- అనగా- దాని వ్యతిరేకము- ఇందుకు కొందఱు మిథ్యయని చెప్పెదరు మిథ్య యనగా వంధ్యాపుత్రుని వంటిది- అనగా - లేనిది- దీనికి విచారమే పనిలేదు. సత్య మనుదానిలో - పరమార్థ సత్యము- వ్యావహారికసత్యముఅని రెండు విధములు- మొదటిది యెప్పటికి నుండునవి రెండవది రజ్జువునం

డు దోచు సర్పత్వము భ్రాంతి యుండు వఱకు నున్నట్లు తోచునదిఅని చెప్పుచున్నారు- ప్రపంచములో విషయములు అర్థ క్రియాకారులగు చుండు నప్పుడు కలవ జాలని రజ్జువునందు దోచు సర్పము వంటిది ప్రపంచము- అని చెప్పగూడదు- ఐతే విషయములకు నుత్తర కాలములో రూపనామములు పోవుచున్నవి గనుక నవి- సత్యము లెట్లని తోచును - వెనుక పోతేనేమి- ఉన్నప్పుడవి వాస్తవములై యర్థ క్రియాకారులు గాలేదా - రజ్జువును జూచి సర్పమని భ్రమించి నప్పుడు సర్పమువాస్తవముగా లేదుఅది కరవడము మొదలైన యర్థక్రియలు లేవు ఈభేదము చేతనే లోకములో-భ్రమ- ప్రమలని వ్యవహారము గలిగినది- ఇంతేగాక ప్రపంచ విషయము లసత్యములైతే పుణ్యపాప హేతువు లెట్లగును ఐతె సత్య మనునది - సంకల్ప వికారాదులు లేక ఏకరీతిగాను- త్రికాలాబాధ్యముగాను నుండవలెనని చెప్పుచున్నారు - అట్టిపదార్థము లేనేలేదు బ్రహ్మము కూడ జగత్సృష్టిచ్ఛ గలిగి యావ్యాపారములో నొకప్పు డుంటాడు ఒకప్పుడు లేకయుంటాడు - ఆమార్పువలన బ్రహ్మముకూడ నసత్యముగావలసి వచ్చును- అట్లుగాదు బ్రహ్మ సంకల్పమునకు మార్పులేగాని బ్రహ్మమునకు మార్పులేదని యంటే బ్రహ్మము యొక్క అపరాప్రకృతి యైన పంచభూత మేళనమువలన గలుగు రూపనామములకేమార్పు గలుగుటకాని సూక్ష్మభూతములకునాశము లేదుకాబట్టి ప్రపంచ పదార్థములకు- రూపనామములుండి- యర్థక్రియా కారు లగువఱకు నవి సత్యము లనియే చెప్పవలయును రూపనామములు పోయిన వెనుక రూపనామము లనిత్యములని చెప్పవలయును గాని రజ్జు సర్ప భ్రాంతివంటి యసత్యము లని చెప్పగూడదు - గనుక భ్రమయనునది యజ్ఞానము. అనగా రజ్జుసర్ప భ్రాంతివంటిది ప్రకృతి- అనునది పంచభూతాది రూపమై జగదాకారముగానగును.

(సందిగ్ధతత్త్వరాద్ధాంతము.)

గనుక ప్రపంచము స్వప్నమువంటి మిథ్యగాదు. ఇది యిందలి రాద్ధాంతము.

—(*) సత్యము, ధర్మము, అనునవి-ఒకటేనా-వేరా, వేఱుగు నెడల నేది ముఖ్యము, అను సందిగ్ధమునకు రాద్ధాంతము. (*)—

సత్యమనగా నుండునది అసత్యమనగా లేనిది- సత్యవంతుడను దానికి అపుడున్నదానిని వాస్తవముగా జెప్పువాడు ఇట్లు చెప్పుటలో గొన్నింటి కనర్థము గలుగును అని కొన్ని కాలములలో, అసత్యము పలుకవచ్చునని అదియే ధర్మమని శాస్త్రములలో వ్రాసి యున్నారు. కాగా కేవలసత్యము ముఖ్యముగాదు అని శ్రీరామ హరిశ్చంద్రాదు లసత్యము చెప్పియున్నారు- ఋషులు- పురాణవక్తలు-వేదవక్తలు- అసదర్థవాదభాగములను అసత్యములు వ్రాసియున్నారు.

అవితప్పనవచ్చునా- కొన్నియాయా సమయములనుబట్టియు గొన్నియాయా యుత్కర్షములు చేయవలసినందుకున్ను అనృతములను బలికియున్నారు- ఈవిషయము నేనువ్రాసిన రత్నషట్కాంగుళీయక గ్రంథములో నాల్గవ రత్నవివరణములో జూడుడు.

ఇవిపాపహేతువులగునా కాబట్టివారివారి సద్ధర్మములను ఆచరించుటయేమి- లోకోపకారముకొఱకు హింసాది సమయములలో నసత్యముపలుకుటయేమి- యివిచేరి ధర్మమనిపించుకొనుచున్నది.

కాబట్టి ధర్మమేముఖ్యము ఇదిగాక- సత్యవంతుడనునది పైన లక్షణగా నుపయోగమగుచున్నదని వ్రాసియున్నాము-ఇట్లు లక్షణాకల్పనచేసి యర్థముచేయుటకంటె ధర్మమనగా వారివారి కులమత దేశకాలానుగుణ్యముగా ధర్మకర్మాచరణముచేయుట- ఇట్టినిష్ఠగలిగి యుండువాడు సత్యవంతుడని యర్థము చేయుట యుక్తముగా నున్నది. ఇది యిందలి రాద్ధాంతము.

—(*) హింసఅనునదియేది- అహింస- అనునదియేదిఅను సందిగ్ధమునకు రాద్ధాంతము. (*)—

హింసయనగా చేతనాచేతనములకు వియోగముగలుగజేయుటనికొందఱు- మనుష్యులకు హింసచేయునదియె హింసయనికొందఱు చెప్పుచున్నారు- ఈశ్వరసృష్టిలో చిదచిత్తులు- కలియనిపదార్థములేదు- వ్రీహ్యాదులలోకూడ జేతనమున్నది- దానినిపాచనము చేయుటలో నందులోనుండుచిత్తుకువియోగము గలుగుచున్నది- అదిచేయకపోతే- ప్రాణి అన్నముభుజించి బ్రతుకుటయెట్లు.

కాబట్టి హింసయనునదిజీవులకు దుఃఖరూపముగానుండవలెను సుఖదుఃఖముల ననుభవించుట మానసేంద్రియము వలనగాని వేఱుగాదు- కాబట్టి మానసేంద్రియములేని వృక్షపాషాణవ్రీహ్యాదులకు గలుగజేయుచిదచిద్వియోగము హింసయనిపించుకొనదు ఐతేమానసేంద్రియము గలిగిన మనుష్యపశ్వాదులను శ్రమపరచుటయంతయు- హింసయనంబడును- ఐతే శ్రమయొక్కయు జీవులయొక్కయు తారతమ్యములను బట్టి హింసతరతమభావములు గలిగియున్నది.

ఇందువలననే ఋషులు కందమూలశాక ఫలవ్రీహ్యాదులను భక్షించుచుండిరి- గాన మానసేంద్రియము గలవాళ్లకు- శ్రమగలుగజేయుటయే హింసయనియు మానసేంద్రియము లేనివాళ్లను పాచనాది కార్యములలో నుపయోగించుకొనుట హింసగాదనియు చెప్పవలయును. ఇదియే యిందలి రాద్ధాంతము.

—(*) దేవతలుండి తదుద్దేశ్య యజ్ఞాదుల యందును దదుద్దేశ్య మంత్రాదుల యందును ఫలముల నిత్తురా - లేక భగవంతుడే యుద్దిష్టదేవతా రూపముతో ఫలములనిచ్చుచున్నాడా - అను సందిగ్ధమునకు రాద్ధాంతము. (*)—

దేవతలున్నారనియు వారి నుద్దేశించిచేయు నుపాసనాదులకు

వారే యాఫలములనిచ్చుచున్నారని యనేకమతములవారు చెప్పు
చున్నారు - ఇట్లయ్యెడునెడల దేవతానంత్యమేర్పడును - ఎట్ల
నాశాస్త్రములలో జెప్పబడియుండు ప్రకారముగ నానాదేశము
నేమి- నానాకులములలోనేమి- తుదకుప్రతిగ్రామములోనేమి-
న్నములుగా రూపనామకల్పనలుచేసి దేవతల నుపాసించుచున
ఇందువలననెప్పుడెవరు- ఎట్లుదలచితే- అట్లు దేవతలుఆరూపవ
నేర్పడవలెను. ఇందువలన దేవతానంత్యము గలుగును- మరియు
దూశాస్త్రములలో బ్రసిద్ధములుగానుండు నింద్రాది దేవతలు- (
యాధిష్ఠాన దేవతలని చెప్పబడియున్నది- ప్రతిమనుష్యుని హస్త
నింద్రుడుండెనే- నిత్యసన్నిహితుడై యుండునప్పుడు ఘాతకానుప
యహల్యతో సురతము చేయవలెనా- రాక్షసులచేతనే వా
తును నిద్రించు సమయములో గోయించరాదా- కాబట్టి- అట్ల
నప్పుడు పలుచోట్లనేకకాలములో హవిర్భాగములిచ్చినట్లై తే
టికులకు నింద్రాదులుపోగలరా- అనియాక్షేపించుకొని - (
యస్వాహా) అనుచతుర్థ్యంతముతో జేరినమంత్రమే- యాదేవ
పముగా ఫలముల నిచ్చుచున్నదని కర్మబ్రహ్మవాదులైన మీమా
తమువారు వ్రాసియున్నారు- ఈయుక్తి- దేవతానంత్యమును
ట్టుటకుయుక్తమేను- ఐతేమంత్రమనునది వర్ణరూపాత్మకమైన
శబ్దము- అచేతనమైనఇదిఫలముల నిచ్చుచున్నదని చెప్పుట- న్యా
కాదు.

ఇకనేమంటే జ్ఞానేచ్ఛాక్రియాది సర్వశక్తులుగలిగి సర్వ
డై- సర్వసాక్షియైన- యాభగవంతుడు వానివాని యుద్దేశ్య దే
సన భక్తితారతమ్యములనుబట్టి యాయాయుద్దేశ్యదేవతారూ
వానివాని యదృష్టానుసారముగ ఫలములనిచ్చుచున్నాడని చెప

ల యుక్తముగానున్నది. ఇదియిందలి రాద్ధాంతము.

—(*) మోక్షాదులు భరతఖండములో - ఆర్యావర్తములో నుండువారికేను- తక్కినవారికేమి- ఆర్యావర్తములోనుండు స్త్రీ శూద్రాదుల కేమిలేదని చెప్పుచున్నారు. కొందఱు వారివారిమతప్రకారము ఉపాసించిన వారికే మోక్షాదులు గలుగుచున్నవనియు చెప్పుచున్నారు- వీర్లలో నెవరికి అను సందిగ్ధమునకు రాద్ధాంతము. (*)—

భరతఖండములో నార్యావర్తములో నుండువారియందు దేవునికి నింతపక్షపాతమేమో- తక్కినవారియందును- అనగా- ఆఖండములో నార్యావర్తములోనుండు స్త్రీశూద్రాదులయందును- తక్కినఖండములవారియందును దేవునికివైషమ్యమేమో హేతువు తెలియదు- అందఱును దేవునికిబిడ్డలుగా నుండునప్పుడును- అందఱు దేవునికి - భయపడినను- ఆయనకు ప్రీతిగలుగవలెనని- ఆయనదయతనయందు రావలెనని వ్రతయాత్రాదిశరీరకష్టములు- దానధర్మార్థవ్యయములు వీటిని- అందరు ఆస్తికులు చేయునపుడు- ఆర్యావర్తములో నుండువారికే- మోక్షాదులు గలుగుచున్నవనుట కేవలము- ఆదేశస్థులు స్వదేశాభిమానముతో, వ్రాసియుశాస్త్రముగానున్నది.

ఇందుకు దృష్టాంతము, బ్రహ్మాద్వితీయజ్ఞానమువలననే, మోక్షమనియు భక్తిచేతనే మోక్షమనియు, యోగధారణాదులచేతనే మోక్షమనియు, ఇట్టివియనేకవిధముల నాయామతాభిమానులు చెప్పుచుండలేదా, అట్లనే, ఆర్యావర్తదేశస్థులు వ్రాసినమాటలు.

యికనేమంటే యుక్తిచేతను, ఆస్తికసర్వమతశాస్త్రముఖ్యాభిప్రాయముచేతను, ఆలోచింపగానెవరైతేనేమి, యేఖండములవారై

తేనేమి, దేవుడున్నాడని, నమ్మి, ఆయనకుదనయందు, దయగలుగ వ
లెనని, లోకపీడజేయక, లోకోపకారము జేయుచు, (భగవానేవగతిః)
అనినమ్మి, ఆమరణాంతము తదేకనిష్ఠతో నెవరుందురో, వారియందుభ
గవంతునికిదయగలిగి, నిరతిశయసుఖమును యిచ్చుచున్నాడనిగట్టిగా చె
ప్పవచ్చును.

యిది యిందలి రాద్ధాంతము.

—(*) సమష్టికినేర్పడినరాద్ధాంతము. (*)—

సర్వశక్తులుగలిగి - సర్వవ్యాపకుడై - సర్వజ్ఞుడై - స
ర్వసాక్షియై, సర్వ నియంతయై, సర్వ జీవాదృష్టాధీన ఫలప్రదాత
యై సర్వకారణ కారణస్వరూపుడైన భగవంతు డున్నాడని భయ
పడి, లోకోపకార కార్యములుచేయుచు, దేవుడు తనకిచ్చిన సద్విష
యముల ననుభవించుచూ పితృపితామహాచరితములైన- సద్ధర్మములు
నాచరించుచూ- అదృష్టఫల హేతుకకార్యములపట్ల సాధనాంతరము
లను గోరక (సర్వమునకు నీవేగతి) అని దృఢభక్తితో భగవంతుని న
మ్మి ఆయనయొక్క యనన్య సాధారణములగు నామములను. ఆయన
యందు మతిగలిగి యుండుటకై సర్వదా స్మరించుచునుండుటముఖ్యము.
ఆపైని దేవునికి ప్రీతిగలిగి వీనికేది శ్రేయస్సో దానిని సర్వశక్తిగల
యాభగవంతుడే కలుగజేయుచున్నాడు.

ఇదిముఖ్యరాద్ధాంతము

సందిగ్ధతత్త్వరాద్ధాంతముసంపూర్ణము.

శ్రీకృష్ణార్పణమస్తు.